
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 8 జూలై 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ఎస్‌డబ్ల్యుఎఫ్ నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు 2 డిపో మేనేజర్ కార్మిక వ్యతిరేక చర్యలకు నిరసనగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ ఆధ్వర్యంలో డిపో ఎదుట 3వ రోజు నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం నిర్వహించిన ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ డ్రైవర్ల బలవంతంగా టిమ్ సర్వీసులకు పంపడం దారుణమన్నారు. అధికారి మొండివైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కట్టా, సుబ్రహ్మణ్యం, నెల్లూరు 2 డిపో కోశాధికారి కె.రవీంద్ర, నాయకులు జి.శ్రీనివాసులు, ఆర్ ఎస్ మణ్యం, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు

నెల్లూరులో రాజకీయ దుమారం..!

◆వైసిపి ఎంఎల్‌ఎల అవినీతిపై లోకేష్ విమర్శనాస్త్రాలు
◆అధికార పార్టీ నేతలు ఉక్కిరి, బిక్కిరి

నెల్లూరు రాజకీయాల్లో టిడిపి నేత నారా లోకేష్ రాజకీయ దుమారం లేపారు. గత నెల 13న జిల్లాలో ప్రవేశించిన ఆయన పాదయాత్రలో అధికార పార్టీ నేతలే టార్గెట్‌గా రెచ్చిపోతున్నారు. ఎంఎల్‌ఎల అవినీతి, అక్రమాలంటూ బహిరంగ సభల్లో విమర్శలు చేస్తున్నారు. ఇందులో ఏం నిజం మోనన్న ప్రజల్లో అనుమానాలు, వస్తాయని భయపడిన ఎంఎల్‌ఎలు అదే స్థాయిలో లోకేష్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. వ్యక్తిగత దూషణకు దిగుతున్నారు. మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్ నేరుగా గుడికెళ్లి ఆ ఆస్తులు నావు కావు. అంటూ ప్రమాణం చేశారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి లోకేష్‌పై విరుచుకుపడ్డారు. టిడిపి, వైసిపి ఎంఎల్‌ఎల మధ్య మాటల యుద్ధం సాగుతోంది...



వెంకటేశ్వర గుడిలో ప్రమాణం చేస్తున్న ఎంఎల్‌ఎ అనిల్‌కుమార్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి యువనేత నారా లోకేష్ పాదయాత్ర వైసిపి ఎంఎల్‌ఎలను కలవరపెడుతోంది. గతనెల 13న ఆత్మకూరు నియోజవర్గంలో ప్రవేశించారు. అక్కడ నుంచే వైసిపి ఎంఎల్‌ఎలపై విమర్శలు ఎక్కుపెట్టారు. ఏ ఒక్కరినీ వదలిపెట్టడం లేదు. ఆత్మకూరు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి, నియోజకవర్గానికి ఏం చేయలేదని, ఇక్కడకొచ్చిన పరిశ్రమలు పక్క జిల్లాలకు వెళ్లిపోతున్నా యంటూ విమర్శలు చేశారు. ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి ఆయనపై ప్రతి విమర్శలు చేశారు. ఆత్మకూరు అభివృద్ధి మా ద్వారానే సాగిందని చెప్పారు. అక్కడ నుంచి వెంకటగిరి నియోజకవర్గానికి వెళ్లిన ఆయన ఎంఎల్‌ఎపై విమర్శలు చేయలేదు. ఆనం రామనారాయణ రెడ్డి టిడిపిలో చేరడంతో అక్కడ విమర్శలు చేయలేదు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఎంఎల్‌ఎపైనా విమర్శలు చేశారు. గూడూరులో అడుగుపెట్టిన ఆయన స్థానిక ఎంఎల్‌ఎ వరప్రసాద్‌ను వదల్లేదు. ఆయన అవినీతి, సిలికా దందా వంటి అంశాలపై విమర్శలు చేశారు. సూళ్లూరుపేట, గూడూరు ఎంఎల్‌ఎలు ప్రతి విమర్శలు జోలికి వెళ్లలేదు. సర్వేపల్లిలో అడుగు పెట్టడంతో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. అవినీతి, అక్రమాలతోపాటు, కోర్టు దొంగ అంటూ విమర్శలు చేయడంతో మంత్రి కాకాణి సైతం అదే స్థాయిలో ప్రతి విమర్శలు చేశారు. ఒక దశలో ఏకవచనంలో మాట్లాడడంతో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శలు దిగారు. నోరు అదుపులో పెట్టుకోవాలంటూ హెచ్చరించారు. టిడిపి అధికారంలోకి వస్తే సిట్ వేస్తానని చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎంఎల్‌ఎ జోలికి వెళ్లలేదు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి టిడిపిలో చేరడంతో ప్రభుత్వ విధానాల పైనే మాట్లాడారు. నెల్లూరు నగరంలో నారా లోకేష్ విమర్శలు దుమారమే లేపాయి. అనిల్‌కుమార్ యాదవ్ సుమారు రూ. వెయ్యి కోట్లు అక్రమ సంపాదన చేశారని, ఆధారాలు న్యాయని బయట పెట్టారు. లోకేష్ ఆధారాలు బయటపెట్టారు. అనిల్ ఆస్తులు చిట్టా అంటూ బయటకు రావడంతో ఆయన ఉలిక్కిపడ్డారు. అవి తనవి కాదంటూ మళ్లీ విమర్శలకు దిగారు. వెంకటేశ్వరపురంలో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రమాణం చేశారు. ప్రజల్లో అవినీతి అంశం చర్చకు రావడంతో అనిల్‌లో గుబులు పట్టుకుంది. కోవూరు నియోజకవర్గంలో బుచ్చిరెడ్డిపాలెంలో ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. రూ 1500 కోట్లు అవినీతి చేశారంటూ విమర్శలు చేశారు. అందుకు ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రతి విమర్శలు చేశారు. తన, ఆరే, అనడంతో టిడిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, పోలంరెడ్డి ఎదురుదాడికి దిగారు. కోవూరులో అడుగుపెట్టిన నారా లోకేష్ రామ్‌కుమార్‌రెడ్డి అవినీతి చిట్టా తయారుచేసినట్లు తెలిసింది. వైసిపి ఎంఎల్‌ఎ అవినీతి, ఆధారాలతో సహ బయట పెడుతుండడంతో వైసి పి, టిడిపి నేతల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. లోకేష్ వైసిపి ఎంఎల్‌ఎలను ఇరుకునపెట్టారు. ఈ ప్రభావం ఎలా ఉంటుందో చూడాలి.



ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

కళాకారుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు

వైసిపి ప్రభుత్వం హస్త,చేనేత కళాకారుల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తుందని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) ఛైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మి, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగించల చంద్రమౌళిలు పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం నగరానికి చేరుకున్న వారు టౌన్‌హాల్‌లో విలేజ్ ప్రింట్స్ హాండ్లూమ్స్ అండ్ హ్యాండీ క్రాఫ్ట్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నవరత్నాల ద్వారా రాష్ట్రం లో అనేక మంది హస్త కళాకారులు,చేనేత కళాకారులు లబ్ధి పొందారన్నారు. సిఎం సహకారంతో త్వరలో జిల్లా ప్రధాన కేంద్రం లో నూతన లేపాక్షి ఎంపోరియం ఏర్పాటు కు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా ప్రధాన కేంద్రాలలో వైఎస్‌ఆర్ హ్యాండి క్రాఫ్ట్ బజార్ లు ఏర్పాటు చేసి హస్త కళాకారులు,చేనేత కళాకారుల అభివృద్ధి కి తన వంతు సహకరిస్తామన్నారు. అన్ని జిల్లాలలో జగనన్న మహిళ హస్త కళాకారుల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి మహిళ హస్త కళాకారులకు తోడుగా ఉంటున్నామన్నారు. అనంతరం నగర ఎంఎల్‌ఎ పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కొండపల్లి హస్త కళాకారులు తయారు చేసిన అంబారిని బహూకరించారు. జిల్లా ప్రధాన కేంద్రం లో నూతన లేపాక్షి ఎంపోరియం ఏర్పాటు, వైఎస్‌ఆర్ హ్యాండి క్రాఫ్ట్ బజార్ లు ఏర్పాటు కు ప్రభుత్వ స్థలం, లేదా భవనాన్ని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమం లో జిల్లా చేనేత జౌళి శాఖఅధికారి ఆనంద కుమార్, ఖాదీ బోర్డ్ డైరెక్టర్ సురేష్,నిర్వాహకులు మనోజ్ఞ రెడ్డి భార్గవ రెడ్డి, ఏపి హెచ్‌డిసి అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి.వి. రామకష్ణ, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వైసిపి మాఫియా

టిడిపి, వైసిపినేతల మధ్య మాటల యుద్ధం
అడుగడునా లోకేష్ యాత్రకు భారీ స్పందన

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ధాన్యం కొనుగోళ్లలో వైసిపి నాయకులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. పాదయాత్ర నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గానికి చేరుకుంది. శుక్రవారం కోవూరు నియోజకర్గం రాజుపాలెం, పిఎస్ఆర్ కళ్యాణమండపం క్యాంప్ సైట్ నుంచి 149 రోజు యువగళం పాదయాత్ర ప్రారంభించిన నారా లోకేష్ రాత్రికి కావలి నియోజకవర్గానికి చేరుకుంది. పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు ఎదురొచ్చి స్వాగతం పలికారు. అంతకుముందు కోవూరు నియోజకవర్గం నార్త్ రాజుపాలెంలో ధాన్యం రైతులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. డెల్టాలో నాలుగేళ్లుగా ధాన్యం దిగుబడులు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.ఎకరాకు రూ.30వేల నుంచి రూ.40వేల వరకు ఖర్చవుతున్నా ప్రస్తుత మార్కెట్ ప్రకారం ధాన్యానికి గిట్టుబాటు ధర రావడం లేదని తెలిపారు. .ఆర్ బికెల్లో అధికారపార్టీ వారికి చెందిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తున్నారని లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు.

నెమ్ముపేరుతో పుట్టికి 7వేల రూపాయల తక్కువకు ధాన్యం కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం డబ్బు కూడా ఆరునెలల వరకు చెల్లించడం లేదన్నారు. ఈ నష్టాలను భరించలేక తాము రెండేళ్లు క్రాప్ హాలిడే ప్రకటించా మన్నారు. మీ ప్రభుత్వం వచ్చాక మాకు న్యాయం చేయండని కోరారు.



లోకేష్‌ను సన్మానిస్తున్న నాయకులు

లోకేష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో వైసిపి నేతలు మాఫియాగా మారి ఒక్క నెల్లూరు జిల్లాలోనే వెయ్యికోట్లు దోచుకున్నారని విమర్శించారు. కోవూరులో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి రైతులను ముంచేసి 50కోట్ల మేర అక్రమార్జనకు పాల్పడ్డారన్నారు. గజదొంగ జగన్‌రెడ్డి పాలనలో వైసిపి ఎమ్మెల్యే మాఫియాలుగా తయారయ్యారన్నారు. టిడిపి అధికారం ఉన్నప్పుడు 21రోజుల్లో రైతుల ధాన్యానికి డబ్బు చెల్లించామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల వద్ద ఉన్న ప్రతి గింజను గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులను మోసగించే ధాన్యం మాఫియాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. లోకేష్ పాదయాత్రలో టిడిపి సీనియర్ నేతల సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,పెళ్లకూరు శ్రీనివాసు లురెడ్డి, కావలి నేతలు ఎం. సుబ్బానాయుడు, కావ్య కృష్ణారెడ్డి, బీద రవిచంద్ర సతీమణి జ్యోతి, బీద గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన పారిశుధ్య నిర్వహణకు సహకరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు: క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణలో తడి, పొడి చెత్తను విడివిడిగా అందించి మెరుగైన పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని, ప్రతీ దుకాణం వద్ద డస్ట్ బిన్ లను నిర్వాహకులు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. శుక్రవారం పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా జొన్నవాడ మార్గంలోని పరమేశ్వరి నగర్ మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ పర్యవేక్షించారు. వర్షా కాలాన్ని దష్టిలో ఉంచుకుని నగర వ్యాప్తంగా ఉన్న అన్ని డ్రెయిను కాలువల్లో పూడికతీత పనులను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, సిల్టు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పర్యవేక్షించాలని అధికారులు, సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సూపర్‌వైజర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న కమిషనర్

'నోరు పారేసుకోకు ప్రసన్న'..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నోరు పారేసుకోవడం, పార్టీలుమారడం, రాత్రిళ్లు కాళ్లు పట్టుకోవడం ప్రసన్నకుమార్ రెడ్డికి అలవాటైన విద్యేనని, టిడిపి సీనియర్ నేత పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి విమర్శించారు. ప్రసన్నకుమార్ రెడ్డి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిస్తే, నాలుగుసార్లు టీడీపీ భిక్షతోనే గెలిచాడని, లోకేశ్ తన అవినీతి గురించి మాట్లాడితే చేయలేదని నిరూపించకోకుండా, నోరుపారేసుకున్నంత మాత్రాన ప్రసన్నకుమార్ రెడ్డి సచ్చీలుడు కాదన్నారు. . " లోకేశ్ యువగళం పాదయాత్ర ఇప్పటికి 51 నియోజకవర్గాల్లోపూర్తయింది. ఏ నియోజకవర్గంలో రానంత విశేష స్పందన కోవూరులో టీడీపీ యువనేతకు వచ్చింది. ఈస్థాయిలో ప్రజాస్పందన రావడానికి వైసీపీప్రభుత్వ విధానాలే కారణమన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి పెద్దసన్నాసి, ఆయన బాగోతం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నుంచి చెన్నైక్లబ్ వరకు అందరి తెలుసునన్నారు. నువ్వు గతం మర్చిపోయి, ఇష్టమొచ్చినట్టు మాట్లాడి తలమీదకు తెచ్చుకోకు ప్రసన్నకు మార్ రెడ్డి.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 10,11 తేదీల్లో నెల్లూరు కలెక్టర్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో 36 గంటలు ధర్నా నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా నాయకులు ఆర్ సరస్వతి, జివిబి కుమార్ పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో సిఐటియు మండల కమిటీ సమావేశం కార్యదర్శి సాదు చెన్నకేశవులు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ఐసిడిఎస్‌కె బడ్జెట్ పెంచాలని, అంగన్‌వాడీలకు తెలంగాణ కంటే అదనంగా వేతనాలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని కోరారు. ఈ నెల 10,11 తేదిల్లో జరిగే నిరసనకు మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు అందరూ తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. సమావేశంలో యూనియన్ నాయకులు ఎస్ సంపూర్ణ, కె చెంచులక్ష్మి, వి వరలక్ష్మి, ఎస్ ఎస్తేరు, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.




వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉలవపాడు: స్థానిక ఐసిడిఎస్ ఉలవపాడు ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీల సమస్యలపై ఈ నెల 10 ,11, తేదీలలో కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే 36 గంటల నిరసన కార్యక్రమంలో ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని ఉలవపాడు, గుడ్లూరు, లింగసముద్రం మండలాల్లోని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు మినీలు తప్పనిసరిగా సెంటర్లన్నీబంద్ చేసి రెండు రోజులు నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు జీవీబీ కుమార్ ప్రాజెక్ట్ లీడర్ సిహెచ్ ఇంది రావతి పిలుపునిచ్చారు. జూలై 10న దేశవ్యాప్తంగా అంగన్వాడీల కోర్కెల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం నిరసన కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. సిడిపిఒ ఆఫీస్‌లో ధర్నాకి అనుమతి కోరుతూ స్టాఫ్ కి లెటర్ ఇచ్చారు. ధర్నా విషయాన్ని సిడిపిఒతో మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడుతూ ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచే విధంగా, తెలంగాణ ప్రభుత్వం కంటే అదనంగా వేతనం ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు వాకా. లతారెడ్డి, ఎస్.డి. గౌస్ బాషా పాల్గొన్నారు.



వాస్తవాలు మాట్లాడాలి

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గం అవినీతి తారాస్థాయిలో జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి తాము ఎకిలి చేష్టలు చేస్తున్నామని వాస్తవాలు తెలియకుండానే మాట్లాడుతున్నామని అనడాన్ని తప్పుపట్టారు. నాలుగు బ్రిడ్జిలు నిర్మిచగానే నియోజకవర్గమంతా అభివద్ధి చెందిందని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బడే వారి పాలెం వద్ద బ్రిడ్జి కట్టామని చెబుతున్న మహీధర్ రెడ్డి ఆయన స్వగ్రామమైన మాచవరం బ్రిడ్జి ఎందుకు కట్టలేకపోయారని అన్నారు. టిడిపి హయాంలో విక్కిరాల పేట వద్ద కలవల్ల వద్ద బ్రిడ్జిలు నిర్మించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఉలవపాడు మండలం, బద్దిపూడి వద్ద మన్నేటిలో రోడ్డు నిర్మించి మరీ ఇసుక అక్రమంగా తరలిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. దీని వెనుక ఎవరు ఉన్నారని ప్రశ్నించారు. రావూరు, పోకూరి చెరువుల్లో మట్టి యథేచ్ఛగా తరలించిన విషయం అందరికీ తెలుసన్నారు. స్వయాన వైసిపికి చెందిన కొండికందుకూరు సర్పంచి అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న విషయంపై ఫిర్యాదు చేసిన విషయాన్ని మరిచిపోయారా అని ఆయన ప్రశ్నించారు. రేషన్ బియ్యం అక్రమంగా తరలిపోతున్న విషయాన్ని గుర్తు చేశారు. విర్కిరాలపేట రోడ్డు 26శాతం లెస్ కి ఎందుకు వేశారు. తెలుగుదేశం నాయకులు మాట్లాడుతున్న విషయంపై వారి పార్టీలోనే బ్యాలెట్ పేడితె వారి పరిస్థితి ఏమిటో అర్థం అవుతుందని ఎమ్మెల్యే అనడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీలో బ్యాలెట్ పెడితే ఎమ్మెల్యే పరిస్థితి బయట పడుతుందని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వైసిపి నాయకులు దళారులుగా మారి వసూళ్ల దందా కొనసాగిస్తున్నారని ఆరోపించారు.2024లో ఎవరి పరిస్థితి ఎమిటో తీర్పు ఇస్తారని చెప్పారు. సమావేశంలో వైసిపి నాయకులు గోచిపాతల మోషే, చిలకపాటి మధు, ముచ్చు శ్రీనివాసరావు, షేక్ రషీ, వి. రవిచంద్ర పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

ముగిసిన ఎఐఐఇఎ వారోత్సవాలు

ప్రజాశక్తి-కందుకూరు: జీవిత బీమా పాలసీదారుల ప్రయోజనాలు కాపాడటమే లక్ష్యంగా ఎఐఐఇఎ పని చేస్తుందని ఆ సంఘం కందుకూరు బ్రాంచి కార్యదర్శి ఎస్‌విఎస్ మల్లికార్జునరావు పేర్కొన్నారు. కందుకూరు జీవిత బీమా కార్యాలయంలో ఎఐఐఇఎ 73వ వారోత్సవాల ముగింపు శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతేడాది వారోత్సవాల సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు దేశవ్యాప్తంగా యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎల్‌ఐసి కార్యాలయంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఆయుర్వేద, హోమియో వైద్యులు పాల్గొన్నారు. ఎల్‌ఐసి కార్యాలయం వద్దకు వివిధ సేవలు నిమిత్తం వచ్చిన పాలసీదారులు, ఏజెంట్లు, కార్యాలయ సిబ్బంది వైద్యపరీక్షలు చేయించుకొని మందులు తీసుకున్నారు. హోమియో, ఆయుర్వేద వైద్యాధికారిణులు పి.రత్నావళి, ఆర్‌టిఎస్ లక్ష్మీకుమారి వైద్యపరీక్షలు చేసి సేవలందించారు. సిబ్బంది కె.తిరుపతయ్య, బాబు మందులు పంపిణీ చేశారు. సాయంత్రం ముగింపు సందర్భంగా వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన కందుకూరు బాలుర, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డెవలప్‌మెంట్ అధికారి డి.సంజయ్‌కుమార్, అధికారులు, యూనియన్ సభ్యులు ఎస్‌కె. షబ్బీర్, వివివి పద్మనాభరావు, పి.బాలాజీ, ఎం వీరనారాయణ, ఎం.సుకుమార్, జి.రామారావు, కె.లక్ష్మీనారాయణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



వైద్యశిబిరంలో పాల్గొన్న ఉద్యోగులు

జగనన్న సురక్షను ఉపయోగించుకోండి


ప్రజాశక్తి-ఉలవపాడు: ధ్రువపత్రాల జారీలో దళారుల పాత్రను నివారించేందుకే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట.మహీధర్ రెడ్డి చెప్పారు.ఉలవపాడు మండలంలోని చాకిచర్ల,పెద్ద పట్టపుపాలెం గ్రామ సచివాలయాల్లో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల పాత్రలను నివారించటం తో పాటు ప్రజల ఇళ్ల ముంగిళ్లలోకే వెళ్లి ధవపత్రాలను అందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. దేశంలోనే ఇలాంటి కార్యక్రమం ఇదే మొదటిదని ఆయన చెప్పారు.ముఖ్యమంత్రి లక్ష్యాన్ని నెరవేర్చడానికి వలంటీర్లు, వైఎస్‌ఆర్ గహసారధులు ప్రజలకు 11 రకాల ఉచిత ధ్రువపత్రాలను అందించడానికి నడుం బిగించి పనిచేయాలని కోరారు.కార్యక్రమంలో డి.ఎల్.డి.ఒ పద్మజ, తహశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, ఎంపీడీఓ ఎల్. చెంచమ్మ, ఎంపీపీ వాయల.మస్తానమ్మ, ఎంపీటీసీలు, సర్పంచులు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ

తోపుడు బండ్లు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు: చిరువ్యాపారాలు చేసుకుంటున్న ఇద్దరికి కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు శక్రవారం తోపుడు బండ్లు అందజేశారు. మండలంలోని కంచర గుంట గ్రామానికి చెందిన జలదంకి జయమ్మ, పట్టణంలోని 1వ వార్డుకు చెందిన గుడిగి శ్రీనివాసులకు తోపుడుబండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గొంది నర్సింగరావు, వార్డు అధ్యక్షులు ముప్పవరపు వేణు దాసరి ప్రమోద్, మణికే మాల్యాద్రి, గబ్బరబోయిన రామరాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



తోపుడు బండిని అందజేస్తున్న ఇంటూరి

డిగ్రీ కోర్సుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల గడువు జూలై 12 వరకు పొడిగింపు

ప్రజాశక్తి-కందుకూరు: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వారు డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల గడువును జూలై 12 వరకు పొడిగించారని ప్రిన్సిపల్ ఎం. రవి కుమార్ తెలిపారు. స్థానిక టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ, బికాం, బిఎస్‌సి కోర్సుల్లో సీట్లు ఉన్నాయని రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రస్తుతం జరుగుతున్నద తెలియజేశారు. రిజిస్ట్రేషన్ల తరువాత కోర్సుల ఎంపిక చేసుకోవడానికి జూలై 15 నుంచి 19 వరకూ అనుమతిచ్చారు. జూలై 24న సీట్లను కేటాయిస్తారు. ప్రవేశాలకు సంబంధించి ఇతర వివరాలకు కాలేజీలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ సెంటర్ ను సంప్రదించాలని కోరారు.

నేడు వైఎస్‌ఆర్ జయంతి

ప్రజాశక్తి-కందుకూరు: ఈ నెల 8.వ తేదీ ఘనంగా కీర్తిశేషులు డాక్టర్ వైఎస్‌ఆర్ జయంతి కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని వైఎస్‌ఆర్ విగ్రహాలను శుభ్రపరిచి, జయంతి కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంలో నిర్వహించాలని అభిమానులకు సూచించారు. కార్యక్రమంలో పదిమంది ప్రజలకు ఉపయోగపడేలా రోగులకు పండ్లు పంపిణీ, అన్నదాన వితరణ చేసి, డాక్టర్ వైఎస్‌ఆర్ స్మతికి నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు.

స్పందన ఫిర్యాదుల పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ పరిధిలోని జగనన్నకు చెబుదాం, స్పందన ఫిర్యాదులను కమిషనర్ వికాస్ మర్మత్ వివిధ విభాగాల అధికారులతో కలిసి స్వయంగా శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. స్థానిక వెంగళరావు నగర్‌లో వచ్చిన స్పందన ఫిర్యాదును పరిశీలించి, సమస్య పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక 30వ డివిజను హెచ్.కె.బాబు నగర్ లో వచ్చిన స్పందన ఫిర్యాదును పరిశీలించి, సమస్య పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

ప్రజాశక్తి-లింగసముద్రం: మండలంలోని వి ఆ ర్ . కో ట మన్నేరులో ఇసుకను అ క్ర మం గా త ర లి స్తు న్న అంగిరేకులపాడు గ్రామానికి చెందిన అల్లం రమేష్ ట్రాక్టర్‌ను ఎస్ఐ ఆవుల వెంకటేశ్వర్లు సీజ్ చేశారు. ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.



రుణాల మంజూరు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పరిధిలోని జగన్న హౌసింగ్ కాలనీ లబ్ధిదారులకు మెప్మా ఆధ్వర్యంలో రుణ మేళాను శుక్రవారం స్థానిక గాంధీ నగర్ లోని మహిళా స్వశక్తి భవన్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ పాల్గొన్నారు. రుణ మేళాలో పాల్గొన్న మహిళలు అడిగిన వివిధ రకాల సందేహాలకు కమిషనర్ సంతప్తికరమైన సమాధానాలు ఇచ్చారు. కమిషనర్ ప్రోత్సాహంతో 25 మంది మహిళలు ఒక్కొక్కరు రూ: రూ.20వేల చొప్పున మెప్మా సంఘాలు/సమాఖ్యల నుంచి రుణాలు పొంది కాంట్రాక్టర్ కు రూ.5లక్షలు చెల్లించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు హౌసింగ్ డిఈ, ఏఈ ల పర్యవేక్షణలో కాంట్రాక్టర్లు 10 రోజుల్లోపు ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. మిగిలిన లబ్ధిదారులకు కూడా రుణాలను త్వరగా మంజూరు చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ డిఇ దయాకర్, ఎఇ మధు, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు



రుణం అందజేస్తున్న కమిషనర్

సచివాలయాల్లో కమిషనర్ తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు: నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 17/1, 17/2 వడ్డి పాలెం, ఆకుతోట వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని తనిఖీ రిజిస్టర్, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమ ఏర్పాట్లను అన్ని సచివాలయాల్లో ప్రణాళికాబద్ధంగా నిర్వహిం చాలని, జగనన్న సురక్ష పథకం పారదర్శకంగా అందరికీ చేరువయ్యేలా సచివాలయం సెక్రటరీలు కషి చేయాలని సూచించారు. సచివాలయాల్లో పెండింగులోని సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు కమిషనర్ సూచించారు. ఎస్.డి.జి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని తెలిపారు. అదేవిధంగా స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు - నేడు పనుల పురోగతి, ఆస్థి పన్ను, యూజర్ ఛార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పేనేటి సుధాకర్, రెవెన్యూ అధికారులు, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్

టిడ్కో గృహాల పంపిణీపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని లే అవుట్లలో టిడ్కో ఇళ్ల ప్లాట్లపై సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని ఎ.పి.జె అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న కమిషనర్ వికాస్ మర్మత్ ఐఎఎస్ మాట్లాడుతూ 365 స్క్వైయర్ ఫీట్ , 430 స్క్వైయర్ ఫీట్ ఇళ్ల ప్లాట్ల లోన్ల మంజూరుకు మెప్మా విభాగానికి పలు సూచనలు జారీ చేశారు. బ్యాంకు లోన్ కు అర్హులైన లబ్ధిదారులకు రుణాల మంజూరును సులభతరం చేయాలని సూచించారు. రుణాల మంజూరులో తలెత్తే వివిధ సందేహాలను నివత్తి చేసి లోన్ అందేందుకు మెప్మా విభాగం పూర్తిగా సహకరించాలని సూచించారు. లోన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు లబ్ధిదారులను, బ్యాంకర్లతో అనుసంధానించి రుణాలు మంజూరయ్యేలా పర్యవేక్షించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో నగర పాలక సంస్థ టి.పి.ఆర్.ఓ, సూపరింటెండెంట్, మెప్మా విభాగం డి.సి.ఓ, సి.ఎమ్.ఎమ్, సి.ఓ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పోరాట యోధుడు 'కుర్రా'

ప్రజాశక్తి-కందుకూరు : ప్రజలకి ఎక్కడ సమస్యలు ఉంటే అక్కడ ప్రత్యక్షమై వారి సమస్యలపై అనేక పోరాటాలు చేసిన యోధుడు కుర్రా సవదా రెడ్డి అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు అన్నారు. స్థానిక కుర్రా సవదా రెడ్డి స్తూపం వద్ద ఆయన 26వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకూరి మాలకొండయ్య మాట్లాడారు. కార్యక్రమంలో వై.ఆనందమోహన్, బి మాల్యాద్రి, ద్రోణాదుల ఆదినారాయణ, బాల బ్రహ్మచారి, నత్త రామారావు, వలేటి కోటేశ్వరమ్మ, కోటేశ్వరావు, జిలాని, మల్లికార్జున పాల్గొన్నారు.

సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- గుడ్లూరు : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సంబంధించి సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఏలూరుపాడు పరిధిలోని సాలిపేటలో కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎంపిపి పులి రామేష్, జెడ్‌పిటిసి కె.బాపిరెడ్డి తహశీల్దార్ సూర్యనారాయణ సింగ్, ఎంపిడిఓ చంద్రసేన్ పాల్గొన్నారు.

బాల్య వివాహంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-గుడ్లూరు: మండలంలోని అమ్మవారి పాలెం స్థానిక చర్చిలో జరిగిన బాల్య వివాహంపై ఫిర్యాదు రావడంతో ఐసిడిఎస్ అధికారులు, సిడిపిఒ విజయ కుమారి, సూపర్‌వైజర్ కామేశ్వరి అమ్మవారిపాలెం కు చేరుకొని శుక్రవారం విచారణ జరిపారు. ఆశోక్ ధార కాని పాడుకు చెందిన 12 సంవత్సరాల 8 నెలలు వయసు ఉన్న బాలికను వివాహం చేసుకున్నట్లు సమాచారం రావడంతో విచారణ చేపట్టినట్లు ఐసిడిఎస్ అధికారులు శుక్రవారం తెలిపారు. లింగసముద్రం మండలం పెద్దపవని గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బాలికను అమ్మవారిపాలెం తీసుకొచ్చి బాల్యవివాహం చేస్తున్నట్లు సమాచారం అందినట్లు అధికారులు తెలిపారు.

విద్యార్థుల ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: విద్యార్థుల ఆరోగ్యాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని ప్రధానోపాధ్యాయులు షేక్ అష్రఫ్ బాషా తెలిపారు. శుక్రవారం మండలంలోని సౌత్ ఆమలూరు ప్రాథమికోన్నత పాఠశాలలో డెంగీ నివారణ మాసోత్సవ ఆధ్వర్యంలో సబ్ యూనిట్ ఆఫీసర్ డి.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అష్రఫ్ బాషా మాట్లాడారు. ఎం.పి.హెచ్. ఎస్. సతీష్ కుమార్, సూపర్‌వైజర్ పి.ఇందిరమ్మ, ఎ.ఎన్.ఎం బి. కవిత, ఆశా వర్కర్లు శిరీష, శిల్ప పాఠశాల ఉపాధ్యాయులు కె. విద్యుల్లత, బి.కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ స్వర్ణల పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీడీఓ కస్తూరి హేమలత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్వర్ణల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో జెడ్‌పిటిసి శేషమ్మ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

మాదిగ దండోరా ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-ఉదయగిరి: ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ 58వ జయంతి మాదిగ దండోరా ఉద్యమ 29వ సంవత్సరం జెండాను ఎగురవేసినట్లు జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో జెండాను ఎగురవేసి స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొజ్జ వెంకటసుబ్బమ్మ, రాష్ట్ర నాయకులు ఐటీఐ జాషువా, బేజవాడ బాల గురవయ్య, లక్ష్మినేని అశోక్‌కుమార్, పివి రమణయ్య, సత్యనిత్య బాబూరావు, ఆమ్ ప్రొఫెసర్ రాజా, నక్కేల మదిరాజు, ఇతిడి శ్రీను, నల్లిపోగు హజరత్, గొల్లపల్లి వెంకటేష్, ఎస్సీ సెంబలయ్య, ఎంఆర్‌పిఎస్, విహెచ్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎంఎస్‌ఎఫ్, ఎంఎస్‌ఎస్‌ఎఫ్, మాల మహానాడు నేతలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, ఆరోగ్యశ్రీ స్ఫూర్తి ప్రధాత మాన్యశ్రీ మంద కృష్ణమాదిగ జన్మదినోత్సవం, ఎంఆర్‌పిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఎంఆర్‌పిఎస్ మండల ఇన్‌ఛార్జి నందిపోగు వెంగలరావు మాదిగ నిర్వహించారు. ఎంఎస్‌పి నాయకులు గోసాల కొండలరావు మాదిగ, ఎంఎస్‌పి కో కన్వీనర్ బొర్రా వెంగయ్య మాదిగ, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు న్యాస్ కొండయ్య, కూనిపోగు గుర్వీయ్య, బత్తా కృష్ణ మాదిగ, సోమవరపు బాబు, తగరం హజరత్తయ్య, గోసాల కొండలరావు, క్రాం కాలేబు, బమూరి సలోమాన్ రాజ్, బమూరి శాంసన్, పెముల మాల్యాద్రి, మొద్దు మస్తాన్, రమణయ్య, వెంకట రమణయ్య, ఇస్సాకు పాల్గొన్నారు.

రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని కొత్తపల్లి సచివాలయం పరిధిలోని కచిరి దేవరాయపల్లి గ్రామంలో జిల్లా వనరుల కేంద్రంవారు రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీ మాధవి, డిఆర్‌సి గీతాకుమారి వరిలో వచ్చే వివిధ రకాల పురుగులు తెగుళ్ల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డి, షేక్ ఖాదర్ బాషా, వివిఎ గ్రామ రైతులు పాల్గొన్నారు.

'సంజీవని రథం'తో ఆరోగ్య సేవలు

ప్రజాశక్తి-కొండాపురం : కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో అడ్రస్ అధినేత కాకర్ల సురేష్ 48వ రోజు కొండాపురం మండలంలోని సత్యవోలులో రామాలయం వద్ద నిరుపేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి 110 మందికి వైద్య సేవలను అందించారు. వీరిలో 98 మందికి కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అలాగే వివిధ వ్యాధులు ఉన్న రోగులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. నిరుపేదలకు భోజనం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

మేలుజాతి పశుసంపదతో పాడి ఉత్పత్తి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మేలు జాతి పశుసంపద ద్వారా పాడి ఉత్పత్తి పెంచుకోవచ్చని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జగదేవిపేటలో లేగదూడల అందాల పోటీలు, క్రాఫ్ ర్యాలీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జగదేవిపేట పశు వైద్యులు గజ్జె నాగేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు, డివిజనల్ డిడి డాక్టర్ సురేష్ బాబు, డి ఎల్ డి ఎ ఇ ఒ డాక్టర్ సోమయ్య, పశు వైద్యులు డాక్టర్ ఆర్ వసంత రాయలు, ఇందుకూరుపేట ఎడి డాక్టర్ బి మురళీకృష్ణ, ముదివర్తిపాలెం డాక్టర్ కె.హరిబాబు, కోడూరు డాక్టర్ నరేష్, తోటపల్లి గూడూరు డాక్టర్ ఓ శ్రీనివాసులు, స్థానిక నాయకులు రైతులు పాల్గొన్నారు.

వాణికి అభినందనలు

ప్రజాశక్తి-కావలి : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జి కె.వాణిని నెల్లూరులోని లోక్ అదాలత్ కోర్టులో లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి కలిసి అభినందనలు తెలియజేశారు. వారు ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ ఉచిత న్యాయ సహాయం న్యాయ సలహాలు అందిస్తూ న్యాయ విజ్ఞానానికి ప్రజలకు అందిస్తూ న్యాయ వ్యవస్థకు వన్నె తెస్తున్న న్యాయ మూర్తి వాణిని మర్యాదపూర్వకంగా కలిసి వారి సేవలను కొనియాడారు.

రైతులకు బీమా మంజూరు

ప్రజాశక్తి-ఉదయగిరి : జిల్లాలో 2022 సంబంధించి ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి దిగుబడి ఆధారిత పంటల బీమా కింద 127 మంది రైతులకు రూ.79.80 లక్షలు మంజూరైనట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయగిరి వ్యవసాయ శాఖ మార్కెటింగ్ యార్డ్ ఆవరణంలో శివారం ప్రారంభం కానున్న డాక్టర్ వైఎస్ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ఆవరణలో కలిసి పరిశీలించి ఏర్పాట్లపై అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏడిఏ చెన్నారెడ్డి, ఏఓలు వెంకటసుబ్బారెడ్డి, రామ్మోహన్, ఆంజనేయ నాయక్, కాంట్రాక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 73వ వార్షికోత్సవాలలో భాగంగా శుక్రవారం ఎల్ఐసి ముగింపు వేడుకలు సందర్భంగా జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్యశాల సూపరింటెండెంట్ శేషారత్నం తో కలిసి రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎల్ఐసి కార్యాలయంలో పలు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా నాయకులు జివి శివప్రసాద్, మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్యలు పాల్గొన్నారు. ఆత్మకూరు ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మెహెరా కుమార్, ఎఒ రవికుమార్, బ్రాంచ్ యూనియన్ కార్యదర్శి ఎవి రమణయ్య, అధ్యక్షులు శ్యామ్ ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఎఐఐఇఎ యూనియన్ బేరర్ టి.రమేష్, రమేష్, సీనయ్య, మస్తాన్, ప్రవీణ్, తదితరులున్నారు.



రోగులకు పండ్లు అందజేస్తున్న దృశ్యం

సెల్‌ఫోన్ పేలి యువకుడికి గాయాలు

ప్రజాశక్తి-కావలిరూరల్ : మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామం వద్ద సెల్‌ఫోన్ పేలి యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. చినపవని గ్రామానికి చెందిన యువకుడు బైక్‌పై వెళుతుండగా కొత్తపల్లి బస్టాప్ వద్దకు రాగానే ఒక్కసారిగా సెల్‌ఫోన్ పేలడంతో బైక్‌పై నుండి ఎగిరి కింద పడిపోయారు. బైక్ పై నుండి కింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. కొత్తపల్లి గ్రామస్తులు 108కు సమాచారం అందించి కావలి వైద్యశాలకు తరలించారు.

అభివృద్ధిపై ఎంఎల్ఎను నిలదీయండి

ఎంఎల్ఎపై ప్రశ్నలతో కరపత్రం విడుదల చేసిన ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గానికి ఎం.ఎల్.ఎ. చేసిన అభివృద్ధి ఏమైనా ఉందా.. కావలిపై ముఖ్యమంత్రి రూ.150 కోట్ల వరాల జల్లు ఏమైంది.. అంటూ శుక్రవారం "జర్నలిస్ట్ క్లబ్"లో జరిగిన విలేకర్ల సమావేశంలో అఖిలపక్షం కరపత్రం విడుదల చేసింది. ఈ సందర్భంగా వేదిక నాయకులు మాట్లాడుతూ గత 9ఏళ్లుగా ఎం.ఎల్.ఎ కావలికి చేసిన అభివృద్ధి ఏమైనా ఉందా.. అని ప్రశ్నించారు. కేవలం ఉత్తరకుమార ప్రగల్భాలు-సహజ వనరుల దోపిడీ-పరనిందలు-అరాచకం-దౌర్జన్యాలు-దళితులపై దాడులు-మహిళలపై దాడులు-విధ్వంసాలు తప్ప ఇంకేమైనా ఉందా.. అభివృద్ధి అనే మాటకు చోటుందా.. అడిగారు. ఎం.ఎల్.ఎ. వేసిన శిలాఫలకాలు అయితే కనపడుతు న్నాయి కానీ అభివృద్ధి చిరునామా మాత్రం దొరకడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజల కష్టాలకు కారణమైన ఏ సమస్య కూడా పరిష్కారం కాలేదన్నారు. 'మాటల్లో కావలి కనకపట్నం చేతల్లో కష్టాల పట్నం' ఇదీ కావలి ఎం.ఎల్.ఎ. తొమ్మిదేండ్ల పాలన అని ఇద్దేవా చేసారు. కావలి ఎం.ఎల్.ఎ. మానసపుత్రికైన ట్రంకురోడ్డు విస్తరణ ఇంకా ఎన్నాళ్లు, ఎన్నేళ్లు సాగుతుందో.. ఆగుతుందో.. తెలియదన్నారు.



ప్రశ్నాపత్రం ఆవిష్కరిస్తున్న అఖిలపక్షం నాయకులు

ముసునూరు ఆటోనగర్ వద్ద తూము నిర్మాణం వల్ల నీళ్లు నిలిచి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నా ఎంఎల్ఎకు చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. ట్రంకురోడ్డు విస్తరణ నిర్లక్ష్యానికి ఎం.ఎల్.ఎ. ఇంటిముందు ఉన్న సిమెంట్ కంకర కుప్పల్లో మొలిచిన చెట్లే సాక్ష్యమని తెలిపారు. ట్రంకు రోడ్డు విస్తరణ కూడా పెదపవని బ్రిడ్జీ లాగా వదిలేస్తారా.. అని ప్రశ్నించారు. తుమ్మలపెంట రోడ్డు నిర్మాణానికి మోక్షం ఎప్పుడో అని, ఎన్ని ప్రమాదాలు, ఎన్ని ఆందోళనలు ఇంకా ఎంతకాలం ప్రజలు ఇబ్బందిపడితే ఆ రోడ్డు వేస్తారని అడిగారు. పెద్దపవని ఫ్లైఓవర్ బ్రిడ్జిని ఎప్పుడు పూర్తి చేస్తారని, పట్టణంకు 100 గ్రామాలకు అనుసంధానం చేసే ఆ బ్రిడ్జిని ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారన్నారు. కనీసం సి.ఎం. దృష్టికి కూడా తీసుకుపోలేకపోయారని, బ్రిడ్జీ పూర్తి కాక పట్టణ, గ్రామాల ప్రజలు ఎంత అవస్థలు పడుతున్నారో తెలుసా అని, ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురై ప్రజలు ఆసుపత్రికో లేక మరో చోటకో పోవాల్సి వస్తే ఇంక వారి పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో మీకు తెలుసా అని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టే ప్రకటనలు తప్ప ఈ బ్రిడ్జీ పూర్తి చేయటానికి మీరు ఏమి చేసారని ప్రశ్నించారు. కావలి అధికారులు అభివృద్ధి కోసం కానీ ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కోసం కానీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రోడ్లు, డ్రెయినేజీ, తాగునీరు, కరెంటు, వంటికనీస మౌలిక సదుపాయాలు కల్పించలేక పోయార న్నారు. వేదిక కన్వీనర్ కరవది భాస్కర్ (సిపిఐ ఎం.ఎల్.), చింతాల వెంకట్రావు(కాంగ్రెస్), జ్యోతి బాబురావు (టిడిపి), పసుపులేటి పెంచలయ్య(సిపిఎం), కొప్పర్తి నాగరాజు(సిపిఐ), లక్ష్మిరెడ్డి(సిపిఐ ఎం.ఎల్.), పొబ్బ సాయి విఠల్(జనసేన), పసుపులేటి మహేష్(ఎ.ఐ.ఎఫ్.బి.), తదితరులున్నారు.



మాట్లాడుతున్న మాజీమంత్రి సోమిరెడ్డి

'యువగళం'లో జన ప్రభంజనం

ప్రజాశక్తి-కావలి

రాష్ట్రంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు "యువగళం" పాదయాత్రకు జనం ప్రభంజనంలా పాల్గొంటున్నారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కావలి టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. నెల్లూరు జిల్లాలో నారా లోకేష్ స్టార్ ఛాంపియన్‌గా నిలిచాడన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలిలో ఎంఎల్ఎ రామిరెడ్డి గత 4ఏళ్లలో చేసిన అవినీతిని గురించి వదిలేది లేదన్నారు. సమావేశంలో మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, బొమ్మి సురేంద్ర, మాలేపాటి సుబ్బానాయుడు, రాజ్ కుమార్ చౌదరి, పొట్లూరు శ్రీనివాసులు, మన్నవ రవిచంద్ర, మాలేపాటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం, అన్నదాత వారి వీధిలో నివాసముంటున్న ఉపాధ్యాయులు పఠ్రె.మురాజ్ వారితండ్రి పఠ్రెకొండయ్య 16వ వర్ధంతి సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం శివరామ సుబ్బయ్య కాలనీ, పెంకుల ఫ్యాక్టరీ చెరువు కట్ట గిరిజన సంఘంలో భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. దాత పఠ్రె.మురాజ్, విజయ్, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు.

చెన్నారాయునిపాలెంలో 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-బిట్రగుంట: మండలంలోని చెన్నారాయుని పాలెం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ గిరి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, స్థానిక నాయకులు పవన్, గోవిందు శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

ప్రజాశక్తి-ఉదయగిరి : యువత వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గండిపాలెం రోడ్డు మార్గంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టి వాహనదారులకు అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మాదకద్రవ్యాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని ఇందుకూరుపేట ఎంకెఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు స్పెషల్ ఎంఫోర్స్‌మెంట్ బ్యూరో సిఐ బాలకృష్ణ మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సబ్ అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'యువగళం' ఏర్పాట్లపై పరిశీలన

ప్రజాశక్తి-కావలి రూరల్ : యువగళం పాదయాత్ర 10న మండలంలోని కొత్తపల్లి గ్రామం వద్దకు 2వేల కిలోమీటర్లు పూర్తవుతుండడంతో మైలురాయి, పైలాన్ ఏర్పాట్లను శుక్రవారం లోకేష్‌టీంతో కలిసి మాలేపాటి సుబ్బానాయుడు పరిశీలిం చారు. చిమ్మిలి మదన్మోహన్, పొన్నగంటి రవీంద్రనాథ్, రాజా, మార్కండేయులు, సునీల్, మాధవరావు పాల్గొన్నారు.

ఖాతాదారులతో సమావేశం

ప్రజాశక్తి-కందుకూరు : ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలలో భాగంగా కందుకూరు భారతీయ స్టేట్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయంలో ఖాతాదారులు, పట్టణ ప్రముఖులతో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రీజనల్ మేనేజర్ కె. సూర్య ప్రకాష్ ప్రారంభించి ఖాతాదారుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. వారి నుంచి సూచనలు, వారు బ్రాంచీలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు అడిగి తెలుసుకుని తక్షణ పరిష్కారాలు తెలిపారు. బాంకులో వస్తున్న సాంకేతిక సదుపాయాలపై పివి రమణమ్మ చీఫ్ మేనేజర్ సుహాసిని చక్కని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ఖాతాదారులు, డ్వాక్రా గ్రూపుల ఆర్పీలు, మెంబర్లు, వెలుగు అధికారులు పాల్గొన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ గుండవరపు వెంకటేష్ సత్కరించారు.



'యువగళం'ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - లింగసముద్రం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఈ నెల 13న కందుకూరు నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందని కందుకూరు టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు.శుక్రవారం స్థానిక టిడిపి మండల కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు అధ్యక్షతన జరిగిన టిడిపి సమావేశంలో ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలుత లోకేష్ పాదయాత్ర రాళ్లపాడు ప్రాజెక్టు మీదుగా నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందన్నారు. పాదయాత్రలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాలొన్ని యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసికట్టుగా సమన్వయంతో పనిచేయాలని చెప్పారు.నారా లోకేష్ కందుకూరు నియోజకవర్గానికి తొలిసారి వస్తున్నారని ఘన స్వాగతం పలకాలని అందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. రాళ్లపాడు ప్రాజెక్టు మీదగా పెంట్రాల, జంపాలవారిపాలెం, లింగసముద్రం, వెంగాళాపురం మీదగా వలేటివారిపాలెం మండలంలోకి ప్రవేశిస్తుందని వివరించారు. టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు,ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి, గ్రామ టిడిపి అధ్యక్షులు గాలంకి ప్రసాద్, టిడిపి నాయకులు పూరిమిట్ల గురునాధం,బోయిళ్ళ కొండపనాయుడు, సుబ్బులు నాయుడు, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, బోడి సురేష్, జి.బాలనారాయణ, జంపాల శివ పాల్గొన్నారు.



సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని కొత్తపల్లి-లింగంనేనిపల్లి సిసి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం బండగాని పల్లి పంచాయతీ సర్పంచ్ లక్కు రమణమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీకి రూ.20 లక్షల నిధులు మంజూరయ్యాయని అందులో భాగంగా కొత్తపల్లి లింగంనేనిపల్లి గ్రామాలకు రూ.10 లక్షలతో పనులను ప్రారంభించామన్నారు. మరో వారంలోపు బండగానిపల్లి, బిజ్జంపల్లి, కొట్టాలు గ్రామాలకు మరో రూ.10 లక్షలతో సిసి రోడ్లు నిర్మాణ పనులు చేపడతామన్నారు. త్వరలోనే బిజ్జంపల్లి వాటర్ ప్లాంట్ పనులను పూర్తిచేసి తాగునీరు అందిస్తామని ఆమె హామీనిచ్చారు. పంచాయతీని అభివృద్ధి చేసే మరికొన్ని మంచి కార్యక్రమాలను చేపట్టి పంచాయతీని జిల్లాలోని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగన్ అన్న సురక్ష కార్యక్రమాన్ని పంచాయతీలోని ప్రజలు ప్రతి ఒక్కరూ సచివాలయం ద్వారా అందించే 11ఉచిత సేవలను వలంటీర్లతో ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్కు.రవీంద్ర రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ రాజు, అసిస్టెంట్ఇంజనీర్ పవన్, పంచాయతీసెక్రెటరీ చిన్నబాబు తదితరులున్నారు.



జగనన్న లేఅవుట్లలో పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

శకునాలపల్లి, పుల్లాయపల్లి గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న జగనన్న హౌసింగ్ లేఅవుట్ నిర్మాణ పనులను పరిశీలించిన హౌసింగ్ ఇన్‌ఛార్జి డిఇఇ రామకృష్ణ పరిశీలించారు. శుక్రవారం మండల పరిధిలోని శకునాలపల్లి పుల్లయ్య పల్లి పంచాయతీలు జగనన్న లేఅవుట్లను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు కల్లూరి వెంకటేశ్వర రెడ్డి, శ్యామలా దేవి కృష్ణారెడ్డిలతో కలిసి లేఅవుట్‌లను ఆయన పరిశీలించారు. అనంతరం వైసిపి సచివాలయల జెసిఎస్ అధ్యక్షులు కల్లూరి కృష్ణారెడ్డి మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు కరిముల్లా, తేజ, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ హర్షవర్ధన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్ పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పురపాలక పరిధిలోని 3వ వార్డులో శుక్రవారం సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, 3వ వార్డు కౌన్సిలర్ గౌస్ బాషా ఆధ్వర్యంలో రోడ్డు పనులకు పూజలు చేసి ప్రారంభించారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి సర్వతో సచివాలయ నిధులు వెచ్చించి వార్డులలో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు షేక్ రిజ్వాన్, నలిశెట్టి.శీనయ్య, నోటి వినయ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి బ్రహ్మరథం

ప్రజాశక్తి-జలదంకి

ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి జమ్మలపాలెంలో పార్టీ నాయకులు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలమాలలు, శాలువాలతో ముంచెత్తి తమ అభిమానాన్ని చాటుకున్నారు. శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జమ్మలపాలెం పోలేరమ్మ ఆలయంలో మొట్టమొదటిగా పూజలు చేసి అమ్మవారిని దర్శించుకుని గడపగడపకు కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ ఒక్కొక్క కుటుంబానికి ప్రభుత్వం నుంచి వస్తున్న లబ్ధిని తెలియజేస్తూ ముందుకు నడిచారు. మహిళలు రాజగోపాల్‌రెడ్డికి హారతులు పట్టారు. రాజగోపాల్ రెడ్డి తనయుడు అభినవ రెడ్డి తండ్రితో కలిసి ఆద్యాంతం కలసి నడిచారు. కార్యక్రమంలో సర్పంచ్ బుర్రి శ్రీవేణి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు పాలవల్లి మాలకొండ రెడ్డి, జెడ్‌పిటిసి శివలీలమ్మ, సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, ఎంపిడిఒ శ్రీధర్ బాబు, తహశీల్దారు సిహెచ్ పద్మావతి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, వ్యవసాయ అధికారిని బి.శైలజ, హౌసింగ్ ఏఈ ప్రసాదు, పంచాయతీరాజ్ డిఇ సుబ్బారెడ్డి, పిఆర్ ఎఇ వై.వాణి, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ అంకినపల్లి నరసింహారెడ్డి, మాజీ పీఏసీ చైర్మన్ గుర్రం జగ్గయ్య నాయుడు, కేశవరం సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు, అన్నవరం సచివాలయం కన్వీనర్లు దామెర్ల దేవదాసు, ఆలూరి లక్ష్మి నర్సారెడ్డి, సెక్రటరీ కె రామకృష్ణారెడ్డి, విఆర్ఒ పి రమణయ్య, పోలీస్ సిబ్బంది, వైసిపి నాయకులు ఇసక మదన్‌మోహన్ రెడ్డి, శేషారెడ్డి, గుమ్మడి రమేష్, కాకాని మహదేవయ్య, వర్ధినేని మురళి, పరుసు మాల్యాద్రి, గద్దె శ్రీహరి, వలంటీర్లు, తదితర నాయకులు పాల్గొన్నారు.



మహిళకు కరపత్రం అందజేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ అధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందించడం లేదని తెలిపారు. పాఠ్య పుస్తకాలు అందించకపోతే ఇంటర్ విద్యార్థులు ఏ రకంగా చదువుకోవాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నా మన్నారు. తమ ప్రభుత్వం విద్యకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నామంటూ గొప్ప గొప్ప మాటలు చెబుతున్న విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ ఇంటర్మీడియట్ విద్యకు ప్రత్యేక నిధులు కేటాయించకపోగా, విద్యార్థులు ఫీజులు ద్వారా కట్టిన ఇంటర్ విద్యా మండలి నిధులు మొత్తం నాడు-నేడు పథకానికి దారి మళ్లించడం సిగ్గుచేటుగా భావిస్తున్నామని తెలిపారు. వెంటనే ఇంటర్మీడియట్ విద్యకు ప్రత్యేక నిధులు కేటాయించి ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందజేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని తెలిపారు. అనేక జూనియర్ కళాశాలలో అధ్యాపక పోస్టులు ఖాళీ ఉండటంతో ఆ సబ్జెక్టు బోధించే అధ్యాపకులు లేక విద్యార్థులు ఫెయిల్ అవుతున్న పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాల న్నారు. రీ అడ్మిషన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టౌన్ సెక్రెటరీ బాలాజీ, అశోక్, ఖాదర్, అనీల్, తేజ పాల్గొన్నారు.



ఆర్‌డిఒకు వినతినిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మట్టి తొలగింపు

- సిపిఎం ఆధ్వర్యంలో గిరిజనుల ఆందోళనతో స్పందించిన పంచాయతీ అధికారులు

ప్రజాశక్తి-ఉలవపాడు

పంచాయతీ పరిధిలోని వరిగ చేను సంఘం వద్ద డ్రెయినేజీ కాలువకు అడ్డంగా మట్టి వేయడంతో నిలిచి పోయిన కాలువను సిపిఎం నాయకులు పరిశీలించారు. సమస్య పరిష్కారం చేయకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దీంతో ఉలవపాడు పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ స్పందించారు. అనంతరం సచివాలయం వద్ద ఆందోళన చేస్తామని సిపిఎం నాయకులు హెచ్చరించారు. స్పందించి తాత్కాలికంగా మురుగునీటిని బయటకు పంపిన పంచాయతీ అధికారులను అభినందించారు.

'యువగళం'పై టిడిపి సమీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి

యువగళం పాదయాత్రపై ఆదివారం మండల టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షులు చింతన బోయిన బయన్న శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు చెంచలబాబు యాదవ్ అతిథిగృహంలో యువగళం పాదయాత్రపై సమీక్ష సమావేశం మండల టిడిపి అధ్యక్షులు అధ్యక్షతన జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు ఇన్‌ఛార్జి బొల్లినేని వెంకట రామారావు, మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, మాజీ జెడ్పి చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పి.చెంచల బాబుయాదవ్ హాజరవుతారన్నారు.

ధనంతోనే 'యువగళం' జనాభా

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ధనం ఆశ చూపి యువగళానికి జనాభాను సేకరించే స్థితిలో టిడిపి ఉందని వైసిపి నాయకులు ఎద్దేవా చేశారు. కోవూరు నియోజకవర్గంలో యువగళం పాదయాత్రను కొనసాగిస్తున్న నారా లోకేష్ బాబు, కోవూరు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, జిల్లాలోని ఇందుకూరుపేట మండలం జగదేవిపేటలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, గునుపాటి సురేష్‌రెడ్డి మాట్లాడారు. సమావేశంలో మాజీ జెడ్‌పిటిసి బందెల వెంకట రమణయ్య, సునీల్ రెడ్డి, ముంగర శ్రీకాంత్, వాసు, తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులను యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 180 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారని వారిలో 146 మంది యుటిఎఫ్ సభ్యత్వం తీసుకున్నారని జిల్లా ప్రతినిధి ఆర్.నాగార్జున అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కె.చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లను ఏర్పాటు చేయాలని, గణిత ఉపాధ్యాయులను ప్రమోషన్లు ద్వారా పూర్తి చేయాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు లేని పాఠశాలల్లో జీతాలకు ఇబ్బందులు లేకుండా వెంటనే ఎఫ్ఎసి ఇవ్వాలని కోరారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.వి.నారాయణ, వి.సుబ్రమణ్యం, సీనియర్ నాయకులు మేడసాని సుబ్బారావు, హరిశ్చంద్ర ప్రసాద్, ఎస్‌కె.కరిముల్లా, కె.కాంతారావు, డి.వెంకటేశ్వర్లు, వి.వెంకటేశ్వర్లు, రాజేంద్ర, కె.గాంధీ, దామోదర్, వెంగళరావు, రాజేశ్వరరావు పాల్గొన్నారు.



విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట : శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం బోగోలు మండలం కోవూరు పల్లిలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలో నూతన వధూవరులు కళ్లగుంట శ్రీకాంత్ -స్వప్న విద్యార్థులకు విద్యా సామాగ్రి, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మధ్యాహ్నం విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కళ్లగుంట శ్రీకాంత్ మాట్లాడుతూ నలుగురికి సహాయం చేయడంలోనే నిజమైన సంతృప్తి కలుగుతుందన్నారు. పిల్లలతో కలిసి గడపడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోధ్యాయులు చాపాటి నిత్య పూజయ్య పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కొండాపురం : కాంగ్రెస్ పార్టీ మాజీ మండల కన్వీనర్ తాటికొండ రామ్మూర్తి నాయుడు రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు లైఫ్ లైన్ ఫౌండేషన్ అధినేత తాటికొండ నవీన్ తన స్వగ్రామమైన సాయిపేటలో నీ మా చిన్నబాబు మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జామెంట్రీ బాక్సు పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు బాలకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నేటినుంచి బస్టాండ్‌కు బస్సులు రాక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పురపాలక పరిధిలోని మున్సిపల్ బస్టాండ్ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి సొంత నిధులతో పిడిఎఫ్ సహకారంతో నూతన బస్టాండ్ సరికొత్త హంగులతో నిర్మించారు. ప్రయాణికులకు మౌలిక వసతులు ఏర్పాటు చేసి అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని శనివారం నుంచి బస్సులు నూతన బస్టాండ్‌కు రానున్నాయని ఆ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు, ఎస్ఐ ముత్యాలరావు బస్టాండ్ ఏర్పాటును శుక్రవారం పరిశీలించారు. బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న ఆటోలను, తోపుడు, బండ్లను చిరు వ్యాపారులు నిర్వహించే వారిని క్రమ పద్ధతిలో వారి వాహనాలు పెట్టుకునేలా వారికి సూచనలు అందజేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని ఎంఎల్ఎ విక్రమ్ రెడ్డి శనివారం ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం నూతన బస్టాండ్‌లోకి బస్సులను జెండా ఊపి ప్రారంభించనున్నారని కమిషనర్ తెలియజేశారు.